1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శనివారం | మార్చి 01, 2025 | www.navatelangana.com

విద్యా నిధికి విరాళాలందజేత



- 4 సంవత్సరాలలో 10 కోట్ల రూపాయలు లక్ష్యం ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యా నిధికి మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు బాసటగా నిలచి 3 లక్షలు విరాళం ఇచ్చినట్లు స్థానిక ఎమ్మెల్యేయెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ డి జానకి, సీనియర్ పోలీసు అధికారులతో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి రూ.3 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంకల్పం మంచిదైతే ఒక చిన్న ఆలోచన కూడా మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ఈ సంవత్సరం జనవరిలో మహబూబ్ నగర్ విద్యా నిధి ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మంచి ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడు ప్రశంసలు వస్తున్నాయన్నారు.అంతే కాదు, ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు తమ వంతుగా విద్యా నిధి కి అండగా నిలుస్తూ, విరాళాలు అందజేస్తున్నారని తెలిపారు. రానున్న 4 సంవత్సరాల్లో 10 కోట్ల రూపాయలు విద్యా నిధి కోసం నిధులను సేకరించాలని లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు.ఈ విద్యా నిధికి వచ్చే ప్రతి పైసా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆల్ రౌండ్ డెవలప్మెంట్ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.మహబూబ్ నగర్ పట్టణంలో ఉన్న వ్యాపారవేత్తలు, వర్తకులు, విద్యావంతులు విద్యా నిధిని బలోపేతం చేయడానికి మీరంతా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ .డి.జానకి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐలు గాంధీ నాయక్, ఇజాజుద్దీన్ , అప్పయ్య పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన తప్పనిసరి



నవతెలంగాణ- మహమ్మదాబాద్

హెచ్ఐవి, ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వై ఆర్ జి కేర్ సూపర్వైజర్ బి రాములు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న పిహెచ్‌సిలో వైఆర్‌జికేర్ స్వచ్ఛంద సమస్త ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇప్పుడున్న పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటేనే ఎయిడ్స్‌ని నియంత్రించగలమని సూచించారు. హెచ్ఐవి సోకిన వ్యక్తులు ఏఆర్టీ మందుల ద్వారా మనిషి సురక్షితమైన జీవితం ఇవ్వవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కుల్కచర్ల మండల ఆర్గనైజర్ రామ్ చంద్రయ్య, మహమ్మదాబాద్ మండల ఆర్గనైజర్ పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల యుద్ధభేరిని జయప్రదం చేయాలి



నవతెలంగాణ -నవాబ్ పేట

మార్చి 2న ఆదివారం తలపెట్టిన సీపీఎస్ ఉద్యోగులు యుద్ధభేరిని జయప్రదం చేయాలని నవాబుపేట మండల విద్యాధికారి నాగ్య నాయక్ మండల విద్యా వనరుల కేంద్రంలో ఉద్యోగులతో కలిసి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి గోడ పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగుల మండల అధ్యక్షుడు పాశం గోపాల్ మాట్లాడుతూ 2004 తర్వాత అపాయింట్మెంట్ అయినటువంటి ఉద్యోగస్తులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అంజనేయులు ఉపాధ్యాయులు శ్రీనివాసులు,శ్రీవిద్య, సరోజ, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ,సాగర్, ప్రకాష్,నాగమల్లిక పాల్గొన్నారు.

పాఠశాలకు పది వేలసహాయం

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల పరిధిలోని యన్మం గండ్ల గ్రామానికి చెందిన ఎరుకల కిష్టయ్య, ఎరుకల సాయిలమ్మ రెండవ కుమారుడు అయినా ఎరుకల రవి మేనేజర్ ,వైజాగ్ స్టీల్ ప్లాంట్ ,విశాఖపట్నం జిల్లాలో ఉద్యోగం చేస్తున్నారు.తన సొంత ఊరిలోని యెన్మనగండ్ల పాఠశాలలో చదువు కున్నందుకు పాఠశాల అభివృద్ధి నిమిత్తమై పది వేల రూపాయలు విరాలము ఇచ్చారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

మైసమ్మ దేవాలయ వార్షికోత్సవానికి ఆహ్వానం

నవతెలంగాణ -నవాబ్‌పేట

మండల పరిధిలోని కాకర్ల పహాడ్ సమీపంలో ఉన్న పర్వతాపురం మైసమ్మ అమ్మవారి ఆలయ 16 వార్షికోత్సవం 3వ తేదీ 4వ తేదీ సందర్భంగా మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మను బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా ఆహ్వానించామని ఆలయ కార్యనిర్వహణాధికారి నర్సింహులు తెలిపారు. కార్యక్రమంలో పర్వతాపురం మైసమ్మ దేవాలయం కార్యనిర్వహణాధికారి నరసింహులు గ్రామ బిజెపి నాయకులు కమ్మరి శ్రీనివాసులు .పాశం నరేందర్ ,పాశం.నర్సింములు సోమగాని రాజేష్ ,పాశం సంపత్ కుమార్ ఆలయ రికార్డు అసిస్టెంట్ గొర్ల గోపాల్ పాల్గొన్నారు

ఉపాధి హామీ కూలీలు

కొలతల ఆధారంగా పనిచేయాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-నవాబ్‌పేట

నర్సరీలలో మొక్కలను త్వరగా పెంచేందుకు సిద్ధం చేయాలని ఎంపీడీవో జయరాం నాయక్ ,ఏపీఓ జ్యోతి అన్నారు. మల్కాపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేసిన బెడ్లను, ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కూలీలతో మాట్లాడారు. సరైన సమయంలో డబ్బులు జమ అవుతుందాయఅని ఆరా తీశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఇచ్చిన కొలతల ఆధారంగా పనిచేస్తేనే డబ్బు సరిగా పడతాయన్నారు.ఈ సందర్భంగా ఆయన నర్సరీలో ఏర్పాటు చేసిన మొక్కల పెంచేందుకు బెడ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, ఉన్నారు



కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేష్ కుటుంబానికి జిల్లా ఎస్పీ డి. జానకి, చేతుల మీదుగా బ్యాచ్ మిత్రుల బృందం లక్ష ఆర్థిక సహాయం చేశారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత నెల 6వ తేదీన విధులు నిర్వర్తిస్తూ అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేష్ కుటుంబానికి అతని బ్యాచ్ మిత్రులు కలిసి ఆర్థిక సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.. ఆయన కుటుంబానికి అవసరమైన అన్ని విధాలుగా సహాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, శ్రీనివాసులు, కృష్ణయ్య, వెంకటేష్ బ్యాచ్ మిత్రులు రఘు, నరేందర్, లక్మా రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల ఆచూకి ఇంకెన్నాళ్లు

- నేటితో ప్రమాదం జరిగి 8 రోజులు
- బోర్‌మిషన్‌ను తునకలు చేసి బయటకు పంపుతున్న టీం సభ్యులు
- పుకార్లు నమ్మవద్ధంటున్న కలెక్టర్





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

శ్రీశైలం ప్రధాన రహదారి దోమలపెంట నుంచి సొరంగం వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు అధికారులు వచ్చి పోతుంటారు. 24 గంటలు మా సిబ్బంది సొరంగంలో పనులు చేస్తున్నారని చెబుతారు.ఘటనా స్థలానికి రెస్క్యూ టీంలు చేరుకున్నాయని చెబుతారు.ఇలా 8 రోజులుగా చెబుతూనే ఉన్నారు. కార్మికులను మాత్రం గుర్తించడం లేదని పలువురు తెలిపారు. మంత్రులు సుడిగాలి పర్యటన చేస్తున్నారు తప్ప పనులు వేగం చేయడంలో చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదని అయా పార్టీల నాయకులు విమర్శించారు. కార్మికులను వెలికి ఇంకెంత కాలం పడుతుందోనని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.
11 రెస్క్యూ టీంలు మూడు షిప్టుల్లో షిఫ్టుకు 100 మంది చొప్పున పనిచేస్తున్నారు. అయినా నిమిషానికి 5 వేల లీటర్ల నీరు వస్తుం డటంతో పనులకు ఆటంకంగా మారింది. అయితే మూడు మీటర్ల లోతులో కార్మికుల ఆనవాళ్లు గుర్తించామని జరుగుతున్న పుకార్లు నమ్మవద్ధని కలెక్టర్ ప్రకటన చేశారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ కొనసాగుతున్న సహాయక చర్యలపై సమీక్ష సమావేశం శుక్రవారం జేపీ బేస్ క్యాంప్ ఆఫీస్ లో సహాయక బందాల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్పీ, ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎన్‌డిఆర్ఎఫ్ అధికారి సుఖేందు, టిఎస్ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ ఆలీ,ఆర్మీ అధికారులు కల్నల్ పరీక్షిత్ మెహ్రా, కల్నల్ అమిత్ కుమార్ గుప్తా, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి బలరాం, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధుల తో టన్నెల్ కొనసాగుతున్న సహాయక చర్యలపై సమీక్ష

ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నాం : కలెక్టర్

టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అధికారులు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. వైద్య సిబ్బంది ఆక్సిజన్ అందుబాటులో ఉంచారు. సహాయ చర్యలను మరింత వేగవంతం చేసేందుకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో 12 బందాలు నిరంతరం పనిచేస్తున్నాయన్నారు. వాటిలో ఆర్మీ,, ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఫైర్ సర్వీసెస్, నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, హైడ్రా, సౌత్ సెంట్రల్ రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, బందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేసినట్లు వివరించారు. ప్రమాద ప్రదేశంలో కొనసాగుతున్న సహాయక చర్యలను వేగవంతం చేసేలా సహాయక బందాలను నిరంతరం పనిచేసేలా పక్కా ప్రణాళికతో సహాయక చర్యలకు కావలసిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ ప్రమాద ప్రదేశంలోని నీటిని పంపుల ద్వారా బయటికి తరలిస్తూ, ప్లాస్మా గ్యాస్ కట్టల ద్వారా శిథిలాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేసినట్లు వివరించారు. సహాయక చర్యలు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉంచుకుంటూ వీలైనంత త్వరగా కన్వేయర్ బెల్ట్ ను ఉపయోగంలోకి తీసుకురానున్నట్లు, బురదను తీసి వేసేందుకు కావలసిన ఎస్కావేటర్లను సిద్ధం చేసినట్లు వివరించారు. ప్రత్యేక కెమెరాలు, సెన్సార్ల ద్వారా లోపలి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

సైన్స్ ఫలాలను అందుకోవాలి

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి రమణ

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్స్ లో నేషనల్ సైన్స్ డే ను సైన్స్ డిపార్ట్మెంట్ , జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి రమణ మాట్లాడుతూ శుక్రవారం సైన్స్ డే తో పాటు జనవిజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం జనవిజ్ఞాన వేదిక జనంలో సైన్స్ యొక్క ఆవశ్యకతను ఉపయోగాలను తెలియజేస్తూ వాటి ఫలితాలను జనాలు అందరూ సమానంగా పంచుకోవాలని దాని కొరకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందని తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల్లో ఇప్పటికీ ఇంకా మూఢనమ్మకాలు ఉన్నాయని ఆ మూఢనమ్మకాలను వీడి సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలుసుకుని అందరూ సైన్స్ యొక్క ఫలాలను అందుకోవాలని దాని కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థి దశలోనే సైన్స్ యొక్క టెంపర్ పెంచుకోవాలని ప్రతి దానిని గుడ్డిగా నమ్మకూడదని తెలియజేశారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ గురుస్వామి అసిస్టెంట్ ప్రొఫెసర్ పాలమూరు యూనివర్సిటీ మాట్లాడుతూ మనిషిలో అన్నిటికైనా ముఖ్యమైనది డీఎన్ఏ అని ఆ డీఎన్ఏ పవర్ ఫుల్ గా ఉంటుందని ఒక తరం నుంచి ఇంకో తరానికి డిఎన్ఏ బదిలీ అవుతుందని మనుషులు పుడుతుంటారు చస్తుంటారు కానీ డీఎన్ఏ అనేది ముందు తరాలకు వెళుతూ ఉంటుంది అని తెలిపారు అదేవిధంగా మనుషల పుట్టుకలో ఆడవారు మగవాళ్ళు పుట్టేడిది మగవాడిలోని ఎక్స్ వై క్రోమోజోన వల్ల పుడు తుంటారు అంతేకానీ ఆడవారికి అండం వల్ల అలా పుట్టారని తెలియజేశారు మనం చదివింది నిత్యజీవితంలోకి ఉపయోగించుకున్నప్పుడే సైన్స్ అభివృద్ధి చెందుతుందన్నారు. సైన్స్ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ వాసవిదత్త మాట్లాడుతూ అమ్మాయిలు విద్యార్థి దశలోనే సైన్సును తెలుసుకుంటే ఒక తరం మారిపోతుందని ఆ సైన్స్ యొక్క పాలలను తమ పిల్లలకు అందిస్తారన్నారు. కాలేజ్ ప్రిన్సిపాల్ జయప్రద గారు మాట్లాడుతూ నిత్య జీవితంలో జరుగుతున్న సంఘటనలకు సైన్స్ కు ఏమి సంబంధం ఉంది అని రెండిటిని పరిశీలించినట్లయితే సైన్స్ యొక్క ప్రాముఖ్యత తెలుస్తుం దన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు జన విజ్ఞాన వేదిక సభ్యులు బహుమతులు ప్రధానం చేశారుఈ కార్యక్రమంలో సైన్స్ డిపార్ట్మెంట్ డాక్టర్ గీత డాక్టర్ విజయలక్ష్మి ఏ పుష్ప ,స్టాప్ అండ్ విద్యార్థులు పాల్గొన్నారు

ఘనంగా నేషనల్ సైన్స్ డే దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల చేత సైన్స్‌కి సంబంధించిన ముగ్గులను వేశారు. అదే విధంగా క్విజ్ , వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపా ధ్యాయులు హనుమప్ప మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవం సీవీ రామన్ 1928లో ఫిబ్రవరి 28న ఈయన రామన్ ఎఫెక్టును కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని భారతదేశంలో ఫిబ్రవరి 28వ తారీఖును జాతీయ విజ్ఞాన దినోత్సవంగా (నేషనల్ సైన్స్ డే) జరుపుకొంటారు.అదే విధంగా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ అంటే జీవితం యొక్క అనుభూతి, లేదా ప్రత్యక్షంగా ప్రాంజనలను గ్రహించి,పరిసరాల గురించి సమాచారాన్ని సేకరించే జీవవైజ్ఞానిక వ్యవస్థ. సాధారణంగా, మనిషికి ఐదు అనుభూతులు ఉంటా యని భావిస్తారు. అవి: దృష్టి, వాసన, స్పర్శ, రుచి, శ్రవణం.మరణం అనేది శరీరం ఆగిపోయే ప్రక్రియ. మరణం యొక్క సంకేతాలు: పల్స్ లేకపో వడం, శ్వాస లేకపోవడం, ప్రేరణలు పరీక్షలకు స్పందించకపోవడం, ప్రకాశ వంతమైన కాంతికి స్పందనగా కంటి గుండులు సంకోచించకపోవడం.మరణం తర్వాత శరీరంలోని మార్పులు, జరుగుతాయన్నారు.కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు హనుమప్ప,ఉపాధ్యాయులుసంజీవ్ రెడ్డి,సరళ ,శ్రీనివాసులు,శ్యామ్ సుందర్,తిరుపతమ్మ ,ఎల్లయ్య,దివాకర్ రాజ్,మోజస్ ,పద్మావతి ,రాధ,రమాదేవి,వెంకటేశ్వర శెట్టి ,సరోజ ,అరుంధతి ,వెంకటమ్మా ,సతీష్ రాథోడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిజీవికి అత్యంత విలువైనది సైన్స్

- పలు విద్యాసంస్థలలో పోటీలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వివిధ విద్యాసంస్థలలో విద్యార్థులకు సైన్స్ పై వివిధ రకాల పోటీలను నిర్వహించారు అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాలలోని సైన్స్ అధ్యాపకులందరినీ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి జీవి జీవితంలో అత్యంత విలువైనది సైన్స్ అని అతి తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ ను కనుగొని భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో చాటి ఆసియా ఖండంలోని భౌతిక శాస్త్ర విభాగంలో మొట్టమొదటిసారిగా నోబెల్ బహుమతి అందుకొని చరిత్ర సృష్టించిన ఘనత సివి రామన్ గారిది అని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్ నాగేందర్ సతీష్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్ మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

రెయిన్ బో పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్, రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశము జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారని పాఠశాల ప్రిన్సిపాల్ మమత తెలిపారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రెయిన్ బో పాఠశాల ఆవరణ యందు విద్యార్థిని,విద్యార్థుల ప్రతిభను వెలికి తీస్తూ విద్య, శాస్త్రీయ,సాంకేతిక,వైద్య మరియు పరిశోధనల పైన విద్యార్థులు కొత్త తరం యొక్క ఆరంభంగా పాఠశాల ఆవరణలో, ల్యాబ్ యాక్టివిటీస్, డ్రాయింగ్ కాంపిటీషన్, హెల్తీ ఫుడ్, సేఫ్టీ ఇన్ స్కూల్, కౌన్ బానేగా సలాం,రంగోలి, మూఢనమ్మకాలపై అవగాహన, సంస్కృతి సాంప్రదాయాలలో సైన్స్ దాగి ఉందని అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో రెయిన్ బో ప్రధానో పాధ్యాయురాలు ఉప ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ఎన్టీఆర్ కళాశాలలో నేషనల్ సైన్స్ డే సైన్స్ ఎగ్జిబిషన్



సృజనాత్మకమైన నమూనాలతో వైజ్ఞానిక ప్రదర్శన 40 కి పైగా నమూనాలు ఏర్పాటు చేశారు. వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఎగ్జిబిషను నిర్వహించడం జరిగింది .ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ విచ్చేసి ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శనలో ఆక్వాపో నిక్స్, గ్రీన్ హౌస్, ఆహారపు గొలుసు మొదలైనవి వివిధ రకాల నమూనాలను విద్యార్థినిలు ప్రదర్శిం చడం జరిగింది. తరువాత యువజన మరియు క్రీడల అధికారి శ్రీనివాస్ ప్రసంగిస్తూ విద్యార్థినిలు చక్కటి నమూనాలను ప్రదర్శించారని ఇవి సృజనాత్మకంగా వినూత్నంగా ఉన్నాయని విద్యార్థినిలు ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా ఆలోచించాలని శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు.అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్,వృక్షశాస్త్ర విభాగాధిపతి అమీనా ముంతాజ్ జహాన్ ప్రసంగిస్తూ విద్యార్థినిలు ప్రదర్శించిననమూనాలు ఆకర్షణీయంగా వినూత్నంగా ఉన్నాయని , శాస్త్రీయంగా ఆలోచించి అవగాహనను పెంపొందించుకోవాలని విద్యార్థి నిలకు తెలిపారు.. వైజ్ఞానిక ప్రదర్శనలో వివిధ నమూనాలను ప్రదర్శించిన విద్యార్థినిలకు ప్రథమ ద్వితీయ ,తృతీయ , కన్సోలేషన్ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పద్మ అనురాధ ,వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ .కె .సుధీర్ ,డాక్టర్ . ఐ. శ్రీవాణి, డాక్టర్ .కే .శ్వేతా రాణి, డాక్టర్ .ఎస్ .త్రివేణి ,వి.సుకీర్తి పాల్గొన్నారు.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియను అరికట్టాలి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు చేపడుతున్న ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో డిఐఇఓ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారు, ముఖ్యంగా మహబూబ్నగర్ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ కళాశాలలో ఇతర కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా విద్యార్థులను, విద్యార్థి తల్లిదండ్రులను మభ్య పెడుతూ ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారు, ఈ ప్రక్రియను అఖిల భారత విద్యార్థి సమాఖ్య తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి, దాదాపు ప్రతి సంవత్సరం 4 నుండి 5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ కళాశాలలో చేరుతున్నారు, కేవలం 500 పై చిలుకు ఉన్న కార్పొరేట్ కళాశాలలు మొత్తం విద్యార్థులను తమ కళాశాలలో చేర్చుకోవడానికి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని తెలిపారు., శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ వశిష్ఠ రాష్ట్ర వ్యాప్తంగా ఏజెంట్లను, మరియు పీఆర్వోలను, నిరుద్యోగ యువతను పెట్టుకొని, వివిధ ఆకర్షణీయమైన ప్రకటనలతో, రాయితీల పేరుతో , ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారని ఆరోపించారు, ఇంటర్ విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు, కనీసం వారిని నివారించే ప్రయత్నం చేయడం లేదన్నారు, ఇంటర్ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు., లేని యెడల ఆయా విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించడం జరిగింది.ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ వశిష్ఠ కి సంబందించిన వారిని విద్యార్థి తల్లిదండ్రులు తరిమి కొట్టాలని, ఏఐఎస్ఎఫ్ నాయకత్వం కూడా ఎక్కడికక్కడ అడ్డుకుంటాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్ లక్ష్మణ్ జిల్లా నాయకులు ప్రవీణ్. గణేష్. తదితరులు పాల్గొన్నారు.



ఓవర్ లోడుకు నియంత్రణ ఎక్కడ ..?


- ఓవర్ లోడ్ తో వెళుతున్న పెద్ద టిప్పర్లు.
- రోడ్డు మరమ్మతు జరుగుతున్న దృష్ట్యా
- దుమ్ము దులికి ఎగలేకపోతున్న ప్రయాణికులు



నవతెలంగాణ- బాలానగర్.

బాలానగర్ మండలంలో ఉన్న క్రషర్ మిషన్ల నుండి ఓవర్ లోడ్ తో వెళ్తున్న తిప్పల నియంత్రణ అధికం కావడంతో వాన దారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాలానగర్ బస్టాండ్ కూడా నీ వద్ద ఫ్లై ఓవర్ పనులు జరుగుతున్న దృష్ట్యా ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జానకి రెండుసార్లు సర్వే నిర్వహించారు.అయినప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో దీక్షగా ఫోర్ నోట్ తో వెళుతున్నాయి . నుండి పెద్దరే వెళ్లే వెళ్లే డబుల్డు రోడ్డు పనులనులు మరమ్మతులు జరుగుతున్న భారీ వాహనాలు వెళ్లడంతో వాహనదారులో ప్రయాణికులు వాయు కాలుష్యానికి తట్టుకోలేకపోతున్నామని తెలిపారు. ఓవర్ లోడ్ తో టిప్పర్లు వెళ్లరాదని బాడీ లెవల్ తో తీసుకు వెళుతూ పైన తాట్ పాల్ కప్పుకొని వెళ్లాల్సిందిగా పోలీసుల రెవెన్యూ అధికారుల ఆదేశాలున్నప్పటికీ టిప్పర్ యజమానులు బోర్లోడుతో ఎత్తేగా కంకరను తీసుకువెళ్తూ జాతీయ రహదారి పై ఇటు హైదరాబాద్ మహబూబ్నగర్ పలు ప్రాంతాలకు కంకరను చేరవేస్తున్నారు. జాతీయ రహదారిపై వెళ్లేటప్పుడు మలుపుల వద్ద కంకర పడిపోతూ ప్రయాణికులు ప్రమాదాల గురవుతున్నామని ఇటీవల మహబూబ్‌నగర్ ఎస్పీ దృష్టికి తెచ్చినప్పటికీ పోలీసులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ -జడ్చర్ల

1962 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్రప్రాజెక్టు హెడ్ డాక్టర్ బగిష్ మిశ్రా జీవికె ఈఎంఆర్ఐ 1962 జడచర్ల అంబులెన్స్ ను స్టేట్ 1962 ప్రాజెక్టు హెడ్ డాక్టర్ బగిష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అంబులెన్స్ లోని వివిధ పరికరాలు,వాటి పని తీరు అదే విధంగా మందులు పరిశీలించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం | మార్చి 01, 2025 | www.navatelangana.com

వనపర్తిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

- జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ - పెబ్బేరు

వనపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే ఒక్కరోజులోనే 1000 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న సందర్భంగా ప్రజలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పర్యటనకు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జాతీయ రహదారిపై ఉన్న పెబ్బేరు పట్టణానికి 30 పడకల ఆసుపత్రి పనులకు శంకుస్థాపన చేయడం అభినందనీయమన్నారు. ఎన్నో సంవత్సరాల కల ఎమ్మెల్యే మెగా రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా నెరవేరడం గర్వకారణం అన్నారు. నియోజకవర్గాన్ని అహర్నిశలు పనిచేస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.

దగడపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ - వీపనగండ్ల

చిన్నంబాయి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొప్పునూరు ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామంలో ఇంకా ఎవరైనా అంటరానితనం హెూటలలో రెండు గ్లాసుల పద్ధతి పాటించిన, దేవాలయ గుడిలోకి దళితుల్ని రానివ్వ కున్న వెంటనే సమీపంలోని రెవెన్యూ అధికారులకు గాని, పోలీస్ స్టేషన్లో గాని ఫిర్యాదు చేయాలని సూచించారు . అనంతరం మండల రెవెన్యూ అధికారి గ్రామంలో సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని దళితులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సర్ సీవీ రామన్ జయంతి



నవ తెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో సర్ సివి రామన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ప్రయోగాలను సొంతంగా తయారు చేసుకుని తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. అదేవిధంగా ఉపన్యాస, క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భానుప్రకాష్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

మార్చి 1న మాదిగ అమరవీరుల దినోత్సవం



నవతెలంగాణ - వీపనగండ్ల

మార్చి 1న మాదిగల అమరవీరుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ అన్నారు మండల పరిధిలోని అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధనలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసువులు బాసి మాదిగ అమరవీరుల దినోత్సవము మార్చి 1న విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అన్ని కులాలకు కేటాయింపుల్లో శాస్త్రీయంగా జరగాలన్నారు మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపకులాల విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం చేసి అమరులైన వారిని స్మరించుకోవడం మన బాధ్యత భావించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అమరవీరుల దినోత్సవం లో విద్యార్థిని విద్యార్థులు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ,ఎంఎస్పి ,ఎం ఈ ఎఫ్ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్యఫ్ జిల్లా అధ్యక్షులు మో లకలపల్లి పరశురాముడు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండారి విష్ణు మాదిగ ఎంఎస్ఎఫ్ ప్రవీణ్ మాదిగ, తెప్పెటనంది మాదిగ ఎంఎస్ఎఫ్ మండల నాయకులు మీసాల వినోద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

గురుకులం, ఆస్పత్రులకు మాజీ ఎమ్మెల్యేల పేర్లు పెట్టండి

-బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు



నవతెలంగాణ - వనపర్తి

మార్చి 2వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే శంకుస్థాపన చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు, 500 పడకల ఆసుపత్రికి దివంగత మాజీ ఎమ్మెల్యేలు మూలమల్ల జయరాములు యాదవ్, డాక్టర్ ఎ.బాలకిష్టయ్య ముదిరాజ్ ల పేరు పెట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సిఎం శంకుస్థాపన చేయనున్న సమీకృత గురుకులకు 500 పడకల ఆసుపత్రికి మాజీ బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెట్టాలని కోరారు. సమీకృత గురుకులానికి జయరాములు యాదవ్ పెట్టాలన్నారు. 500 పడకల ఆసుపత్రికి డా.బాలకిష్టయ్య ముదిరాజ్ పేరుండాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి రాచాల యుగంధర్ గౌడ్ సూచించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రితో మాట్లాడి వాటికి మాజీ బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెడతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సానుకూలంగా స్పందించడంతో బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

బీసీ పొలిటికల్ జేఏసీ కమిటీ ఎన్నిక

ఈ సమావేశం అనంతరం బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షునిగా దేవర శివ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా స్వప్న, జిల్లా ఉపాధ్యక్షునిగా గూడుషా, మాదనాపూర్ మండల కన్వీనరుగా నరసింహ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంటుగా నరేష్, నెల్విడి గ్రామ అధ్యక్షునిగా విజయ్ లను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మాదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, పెద్దమందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, ఆత్మకూర్ మండల అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు నాగరాజు యాదవ్, ఏదుల మండల అధ్యక్షుడు హనుమంతు, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు, ఎర్రవల్లి మండల అధ్యక్షుడు ఈదన్న, ఏదుల మాజీ సర్పంచ్ మశన్న, గుర్రం రాఘవేందర్ గౌడ్,దేవర శివ, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభ విజయవంతానికి ఎమ్మెల్యే దిశ నిర్దేశం



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి పట్టణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాలకు మార్చ్ 2వ తేదీన ఆదివారం వనపర్తి కి వస్తున్న సందర్భంగా సీఎం బహిరంగ సభ విజయవంతనికి కార్యకర్తలు నాయకులకు ఎమ్మెల్యే దిశ నిర్దేశం చేశారు. జన సమీకరణలో భాగంగా వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులకు పలు సూచనలు చేశారు. వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్లో నిర్వహించే బహిరంగ సభను పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ప్రతి వార్డు నుంచి ప్రజలను పెద్ద ఎత్తున తరలించాలని ఆదేశించారు. జన సమీకరణ బాధ్యతను వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్తల సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్కు 33వార్డుల అధ్యక్షులకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గం...!

- సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ







నవతెలంగాణ - వనపర్తి

సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వనపర్తి జిల్లా విస్తృత సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో బాల్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరై మాట్లాడుతూ దేశంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమన్నారు. పెట్టుబడిదారి విధానానికి విసిగిపోయి ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానంలో అనేక సంక్షోభాలు ఏర్పడి సమానత్వం కోసం పోరాడే ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారన్నారు.సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమన్నారు. రాబోయే కాలంలో కమ్యూనిజానికి మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు.ప్రజలందరూ కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి, పెట్టుబడిదారీ విధానానికి కొమ్ము కాసే నాయకులపై ప్రజలు విసిగి పోతున్నారన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ప్రజలకు రైతాంగానికి నష్టం కలిగించే చట్టాలను మోడీ ప్రభుత్వం వెనక్కి తీసుకోలేదని, తాత్కాలికంగా వెనక్కి తగ్గినట్లు ప్రవర్తిస్తున్న భవిష్యత్తులో ఆ చట్టాల వల్ల ప్రమాదం పొంచి ఉండబోతుందని చెప్పారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్ర రైతాంగాన్ని కార్మిక కూలి అసంఘటిత రంగాలను ఆదుకునేందుకు బడ్జెట్లో కోతలు విధించి కార్మిక రంగాన్ని విస్మరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి జబ్బార్, బాల్ రెడ్డి, లక్ష్మి, జి ఎస్ గోపి, జిల్లా కమిటీ నాయకులు మండల రాజు, బాల్యా నాయక్, పరమేశ్వర, మేకల ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- సభా ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్లు



నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మార్చి 2వ తేదీన ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటనను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ యాదయ్య, డీఎస్పీ వేంకటేశ్వర రావు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి కే.డి.ఆర్. పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుచున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. బహిరంగ సభకు వచ్చే అతి ప్రముఖులు, రాష్ట్ర స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవసరమైన వసతులు పకడ్బందీగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

సీఎం సభ కోసం సన్నాహక సమావేశం



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం మార్చి రెండవ తేదీ వనపర్తి జిల్లా కేంద్రంలో జరుగు ముఖ్యమంత్రి సభకు మహిళా సమైక్య సభలను తీసుకువెళ్లేం దుకుగాను సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యపు క్రమంలో మహిళా సమైక్య ఏటీఎం శుక్రు నాయక్, మండల అభివృద్ధి అధికారి శ్రీపాద, మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- రెండు కార్లు ఢీకొని ప్రైవేటు ట్రావెల్స్ బస్సుకు ఢీకొన్నాయి
- ప్రమాదంలో ఒకరు మృతి పలువురికి గాయాలు
- భారీగా ట్రాఫిక్ జాం



నవతెలంగాణ - పెబ్బేరు

44వ జాతీయ రహదారి పెబ్బేరు బైపాస్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా పలువురు గాయపడిన సంఘటన శుక్రవారం సాయంత్రం పెబ్బేరు బైపాస్ సమీపంలోని 44వ జాతీయ రహదారి పై చోటుచేసుకుంది. ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అందించిన వివరాల ప్రకారం కర్నూలు వైపు నుండి హైదరాబాదు వెళుతున్న రెండు కార్లు ఓవర్టేక్ చేస్తున్న క్రమంలో రెండు కార్లు ఢీకొని అవతలి వైపు డివైడర్ దాటి నిజామాబాదు నుండి తిరుపతి పెళ్లి కార్యక్రమానికి వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పెబ్బేరు కు చెందిన ముష్టి విష్ణు 30 సంవత్సరాలు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతి చెందిన వ్యక్తి కారులో మృతుడి భార్య ఇద్దరు కుమారులు కూతురు ఉన్నారు. మరో కారులో ఎనిమిది మంది వ్యక్తులు ఉన్నట్లు తెలిసింది. తిరుపతి వెళుతున్న ప్రైవేట్ బస్సులో దాదాపు 30 మందికి పైగా గాయాలైనట్లు తెలిసింది. గాయపడ్డ వారిని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో రెండు కార్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ బస్సు సైతం దెబ్బతింది. ఘోర రోడ్డు ప్రమాదం వల్ల జాతీయ రహదారిపై ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. మృతదేహాన్ని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించి గాయపడ్డ వారిని వనపర్తి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ప్రమాదంలో ఎంత మందికి తీవ్ర గాయాలు అయ్యాయి ఎంతమందికి స్వల్ప గాయాలు అయ్యాయి అన్నది తెలియాల్సి ఉంది. ప్రమాదానికి రెండు కార్లు అతివేగమే కారణం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ చర్యలు తీసుకుంటాం : కలెక్టర్



నవతెలంగాణ - వనపర్తి

మార్చి 5 నుండి ప్రారంభంకానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మార్చి 5 నుంచి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు, రాష్ట్రంలో ఎల్.ఆర్.ఎస్ ల పురోగతి పై శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లతో ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు అత్యంత పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు . పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ సహా ఏ ఒక్కరూ మొబాయిల్ ఫోన్ లోపలికి తీసుకువెళ్ళడానికి అనుమతి లేదని చెప్పారు. పరీక్ష పత్రాలను పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు బందోబస్తు మధ్య పంపించి పరీక్ష పూర్తి అయిన తర్వాత జవాబు పెపర్లను అంతే జాగ్రత్తగా హైదారాబాద్ కు పంపించాల్సి ఉంటుందని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య పరంగా కనీస మందులు, ఒక మెడికల్ ఆఫీసర్, ఆశా ఏ ఎన్.యం లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఈ సారి 12150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారనీ, ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 6457 మంది ఉండగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసేవారు 5693 మంది ఉన్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటికే ఇన్విజిలేటర్లకు శిక్షణ సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ టీవీ ల ఏర్పాటు, 144 సెక్షన్ అమలు, పరీక్షలు జరుగుచున్నంత సేపు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలను శుభ్రంగా ఉంచటం, తాగు నీటి సౌకర్యం కల్పించాలని, మున్సిపాలిటీ, పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ పై మాట్లాడుతూ జిల్లాలో ఎల్.ఆర్ ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ (ఇన్చార్జి) సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పి సీఈఓ యాదయ్య, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డీపీఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారుల సమన్వయంతో పని చేయాలి: ఎస్పీ



నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్చి 2న వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసు అధికారులను ఆదేశించారు. వనపర్తి జిల్లాకేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో హెలిప్యాడ్, బహిరంగ సభ, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో బాలుర పాఠశాల వివిధ కార్యాలయాలను మార్చి నెల 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు మరియు పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు వస్తున్న దృష్ట్యా వనపర్తి కేంద్రంలో హెలీప్యాడ్, పార్కింగ్, బారికేడింగ్, ఏర్పాట్లను శుక్రవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిఎం,పర్యటన సజావుగా జరిగేలా శాఖ పరంగా పటిష్ట భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు. వి.ఐ.పి, ప్రజా ప్రతినిధులకు వేరువేరుగా పార్కింగ్ కు అనువైన స్థలాన్ని గుర్తించాలని తెలిపారు. బహిరంగ సభకు దూరంగా ప్రజా ప్రతినిధులు, అధికారులకు పార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనాల మూవ్మెంట్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అవసరమైన చోట బ్యారికేడ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, బిసిఆర్బి డిఎస్పీ, ఉపమామహేశ్వరరావు, వనపర్తి సీఐ, క్రిష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,అప్పలనాయుడు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, సీసీ ఎస్ సీఐ, రవిపాల్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జేలెందర్ రెడ్డి,గోపాల్ పేట్ ఎస్సై, నరేష్, చిన్నంబావి ఎస్సై, జగన్,ట్రాఫిక్ ఎస్సై, సురేందర్ ఉన్నారు.

అక్రమ కట్టడాలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ



నవతెలంగాణ - ఆత్మకూరు

అక్రమ కట్టడాలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం కొనసాగుతున్నది.ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ భూములను, స్థలాలను, రోడ్లను కబ్జాలు చేస్తున్న భూమాఫియా ఆగడాలపై, మాజీ ఎంపీపీ బంగారు శ్రీను పై చర్యలు తీసుకోవాలని సిపిఐ నేతృత్వంలో జరుగుతున్న నిరవధిక నిరసన శుక్రవారం కూడా కొనసాగింది. నిరవధిక నిరసనలు భాగంగా శుక్రవారం ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ చాంద్ పాషాకి వినతి పత్రం అందజేశారు. నిరవధిక నిరసన శిబిరంలో సిపిఐ జిల్లా నాయకులు కే.మోష అధ్యక్షత వహించగా ఏఐటీయూ జిల్లా అధ్యక్షులు పి.శ్రీహరి, సిపిఐ జిల్లా కార్యదర్శిక విజయరాములు మాట్లాడుతూ ఆత్మకూరు లోని బాబా కాలనీలో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా దౌర్జన్యంగా నిర్మిస్తున్న బంగారు శ్రీను షాపు కాంప్లెక్స్ ను వెంటనే నిలుపుదల చేయాలని, నిర్మాణానికి వెనక ఉండి సహకరిస్తున్న ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టిపిఓ)లను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఆత్మకూర్ పట్టణంలో వెలసిన అనేక వెంచర్ల యొక్క 10శాతం భూమి వివరాలు పూర్తిగా ఇవ్వాలని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అవి ఆయా కాలనీల ప్రజల మౌలిక వసతులకు వినియోగించాలని అది చట్టబద్ధంగా జరగాలని కోరారు. పై డిమాండ్స్ పరిష్కరించే వరకు ఈ యొక్క నిరసన శిబిరాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఏ. భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, డి హెచ్ పి యస్ జిల్లా కార్యదర్శి ఎ. రవీందర్,మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి గీతమ్మ, ఏఐటీయూసీ నేత శ్యాంసుందర్, సిపిఐ నాయకులు కార్యకర్తలు లక్ష్మీనారాయణ, సౌలు, బాలస్వామి, బాలరాజు బాలకృష్ణ భారతి, కృష్ణమ్మ నాగమ్మ, మాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ - పెబ్బేరు

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పెబ్బేరు మాస్టర్ మైండ్ హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలను వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. సివి రామన్ కనుగొన్నటువంటి రామన్ ఎఫెక్ట్ గాను అతడికి లభించిన టువంటి నోబెల్ బహుమతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఫిబ్రవరి 28 న జరిగే జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఫుడ్ ఫెస్టివలను పెబ్బేరులోని మాస్టర్ మైండ్స్ హై స్కూల్ ప్రాంగణమునందు వనపర్తి ఆర్డిఓ డి.సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. కార్యక్రమంలో సరోజినీ హాస్పిటల్ ఎం.డి డాక్టర్ ఈ.భరత్ కుమార్ రెడ్డి, ఎక్స్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ లావణ్య డైరెక్టర్ రంగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వనపర్తి : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి మండల పరిధిలోని కడుకుంట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు వినూత్నమైన ప్రదర్శనలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వనపర్తి మండల విద్యాశాఖ అధికారి కె. మద్దిలేటి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కడుకుంట్ల గ్రామం పెద్దలు, యూత్ సభ్యులు, గ్రామంలోని ప్రవేటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొని విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శన లను ప్రశంసించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

ఆత్మకూర్ : అమరచింత మండల కేంద్రంలో శుక్రవారం రోడ్డుపై కాళికా మాత గుడి దగ్గర, గొల్ల గేరి నందు పీడీఎస్ బియ్యాన్ని అక్ర మంగా వ్యాన్లో తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం ప్రకారం అక్కడికి వెళ్లి పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు. కోరి కృష్ణ, అమరచింత వాసిని అదుపులోకి తీసుకున్నట్టు వారి పేర్కొన్నారు. ఇటి బియ్యం4,930 కేజీలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం మార్చి 01, 2025 www.navatelangana.com

లక్ష్య సాధన కోసం చదవాలి : డీఈఓ



నవతెలంగాణ - బల్మూరు
విద్యార్థినీలు తమ భవిష్యత్తును తెలుసుకొని లక్ష్య సాధన కోసం చదవాలని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ విద్యార్థినీలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలకు ఆనందోత్సాహంగా వీడ్కోలు పలికారు. కళాశాల ఎస్ఓ లలిత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి డీఈఓ హాజరయ్యారు. విద్యార్థినీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థినీలు జరుపుకుంటున్న వీడ్కోలు సమావేశం ఒక పండుగ వాతావరణాన్ని తలపిస్తుందన్నారు. ఇదే సంతోషంతో తమ భవిష్యత్తును తెలుసుకొని లక్ష్య సాధన కోసం చదవాలని విద్యార్థిలకు సూచించారు. అప్పుడే కళాశాల సిబ్బంది, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చిన వారవుతారని ఆయన అన్నారు. కళాశాల విద్యార్థినీలు నిర్వహించిన వివిధ రకాలైన నృత్యాలను చాలా చక్కగా చేశారని సమావేశానికి విచ్చేసిన పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. వీడ్కోలు సమావేశంలో విద్యార్థినిలు తమ తమ అనుభవాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఖదీర్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి, విద్యార్థినిల తల్లిదండ్రులు, విద్యార్థినిలు, సిబ్బంది ఉన్నారు.

రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెంట్లవెల్లి
మండల కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.హనుమంతు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మార్చి 2, 3 తేదీలలో అరుంధతి భవన్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజులపాటు రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నారని ఈ సమావేశాల సందర్భంగా రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు నేటి తరం కర్తవ్యం అనే సెమినార్ నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథులుగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ హాజరవుతారని ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలకు రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల నుంచి అధిక సంఖ్యలో కేవీపీఎస్ కార్యకర్తలు అభిమానులు అందరూ హాజరు కావాలని వారు మండల ప్రజలకు పిలుపునిచ్చారు.

స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-తాడూరు
మండల కేంద్రంలోని పీహెచ్ ఎస్ఎస్‌సీ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తమ తోటి విద్యార్థులకు విద్యా బోధనలు చేశారు. కలెక్టర్‌గా జెట్టి వర్షిని, డీఈవోగా అఖిల్,ఎంఈఓ గగన్, కొందరు విద్యార్థులు ఉపాధ్యాయులయ్యారు.

ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం హరీష్ రావుకు తగదు

- విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్

నవతెలంగాణ-అచ్చంపేట
ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన జరిగిన ప్రమాదాన్ని మాజీ మంత్రి హరీష్ రావు రాజకీయం చేయడం తగదని అచ్చంపేట విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్ అన్నారు. నల్గొండ జిల్లాకు సాగునీరు తాగునీరు ఇచ్చేందుకు 2005లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి పనులను శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. 10ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న హరీష్ రావు ప్రాజెక్టును పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. దోమల పెంట విద్యుత్తు ఉత్పత్తి కేంద్రంలో ప్రమాదం జరిగితే పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి సందర్శనకు వెళ్తే అరెస్టు చేసి ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లలేదా అని ప్రశ్నించారు. ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికుల ఆచూకీ దొరకకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర మంత్రులు, ఉన్నత అధికారులు వారం రోజులుగా నిరంతర శ్రమ పడుతున్నారు. ఇది మర్చిపోయి ప్రమాదాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూడడం సరైన పద్ధతి కాదన్నారు.

మృతదేహాన్ని ఇంటికి చేర్చిన అంబులెన్స్

- చనిపోయిన వారికి ఆగని సుంకిరెడ్డి సేవలు



నవతెలంగాణ-ఉప్పునుంతల
ప్రముఖ ఎన్ఆర్ఐ టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బతికి ఉన్నవారికే కాదు.. చనిపోయిన వారికి సైతం సేవలు అందిస్తున్నారు. శుక్రవారం వెల్దండ మండలం గుండాల రామలింగేశ్వరస్వామి కోనేరులో పడి పెరుమాళ్ల ఓహేష్(16) చనిపోయాడు. మూడు రోజులుగా వెతికినా ఆచూకి కనపడలేదు. శనివారం గజ ఈతగాళ్లతో బాలుడి శవాన్ని బయటికి తీశారు. బాలుడిది వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం మున్ననూరు గ్రామం. బాలుడు జయప్రకాష్‌నగర్ తండా దగ్గర ఉన్న గురుకులంలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. మృతితో ఈ ప్రాంత ప్రజలు కలత చెందారు. చనిపోయిన బాలుడి మృత దేహాన్ని ఐక్యతా ఫౌండేషన్ అంబులెన్స్ ద్వారా సొంత గ్రామం అయిన గోపాల్‌పేట మండలం మున్ననూరుకు ఉచితంగా చేరవేశారు. దీంతో ఐక్యతా ఫౌండేషన్ సేవల పట్ల పట్టణ, మండల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆపద సమయంలో అంబులెన్సు రూపంలో సహాయం చేయడంతో కుటంభ సభ్యులకు సైతం సహాయం చేసినట్లు అయ్యింది.

ఉరేసుకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఉప్పునుంతల
చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సాకేవల చంద్రకళ భర్త గంగాధర్ గ్రామం తాడూరు ఉప్పునుంతల మండలం ఫిర్యాదు మేరకు తన అన్న అయినా మేర కృష్ణయ్య(48) ముదిరాజు వృత్తి వ్యవసాయం గ్రామం పెనిమిల్ల ఉప్పునుంతల మండలం అతనికి పెళ్లి అయి ఒక కొడుకు, కూతురు సంతానం కలిగిన తర్వాత 20ఏళ్ల క్రితం భార్య అంజనమ్మ, పిల్లలతో విడిపోయి చెల్లెలు దగ్గరే ఉంటున్నాడు. కృష్ణయ్య తరచుగా కడుపునొప్పితో బాధపడుతుండేవాడని మూడు రోజుల క్రితం ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయినాడు. శుక్రవారం ఉదయం 08.30 గంటల సమయంలో దారిన పోయేవారు మీ అన్న కృష్ణయ్య తాడూర్ గ్రామ శివారులోని బొడ్డుపల్లి చంద్రయ్య పొలం దగ్గర చెట్టుకు తాడుతో ఉరేసుకున్నాడని చెప్పగా ఆమె వెళ్లి చూసేసరికి అతను చనిపోయి ఉన్నాడు. కడుపునొప్పి బాధ భరించలేక ఆమె అన్న కృష్ణయ్య ఉరేసుకొని చనిపోయాడని, ఆట్టి మరణంపై వారికి ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

'వానకాలం, యాసంగి రైతు భరోసా ఇవ్వాలి'

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మీనాచారి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వార్ల వెంకటయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.15వేల చొప్పున రైతు భరోసా ఇస్తానని చెప్పి ఎకరాకు రూ.12 వేలకే కుదించింది. అది కూడా ఇప్పటికీ వరకు వానకాలం, యాసంగి రైతు భరోసా ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పి.కృష్ణ జి, డి.బాలమురళి, రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకులు కే.కేశవులు గౌడ్, కొంకరి శ్రీనివాసులు, కే.ఎల్లయ్య, కొండన్న గౌడు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా భూమిపూజ

- బాధిత రైతుల ఫిర్యాదు



నవతెలంగాణ - బల్మూరు
కోర్టు తీర్పును లెక్క చేయక రిజర్వాయర్ నిర్మాణానికి భూమి పూజ చేశారని ఆరోపిస్తూ బాధిత రైతులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మండల కేంద్రం బల్మూరుకు చెందిన రైతులతోపాటు పరిసర గ్రామాలైన అనంతవరం, అంబగిరి గ్రామాల రైతులు శుక్రవారం మండల కేంద్రంలో సమావేశమై రిజర్వాయర్ నిర్మాణం పట్ల చర్చించుకున్నారు. కోర్టు తీర్పుల ప్రకారం 2011 పెస చట్టం 2013 రిహ్లెక్టర్ చట్టం పాటించాలని ఉన్నప్పటికీ, వాటిని లెక్కచేయకుండా రిజర్వాయర్ నిర్మాణానికి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, సీఈ విజయభాస్కర్ రెడ్డి, ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఈఈ బాలస్వామి, డీఈ చందు నాయక్, బాలస్వామి, కాంగ్రెస్ నాయకులు మర్రెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసులు, బిచ్చన్న, గిరివర్ధన్ గౌడ్ భూమి పూజ చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సమావేశం నిర్వహించుకున్న వారిలో రఘుమారెడ్డి, ఇంద్రారెడ్డి, నాగయ్య, చంద్రమౌళి, బాలస్వామి, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని

కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని ఉపసంహరించాలని కరపత్రాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2024 నవంబర్ 24న జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానం రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను అడుగుతుందని దేశవ్యాప్తంగా రైతాంగం చేసిన పోరాటాల ఫలితంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను రద్దు చేసిందని ఆ చట్టాలను మరో రూపంలో దొడ్డి దారిన ఈ జాతీయ మార్కెట్ వ్యవసాయ విధానాన్ని కార్పొరేట్ల లాభాల కోసం తీసుకొస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఉపసంహరించే వరకు పెద్ద ఎత్తున రైతాంగాన్ని సమీకరించి ఉద్యమాలు చేస్తామని ఆయన డిమాండ్ చేశారు.

మార్కెటింగ్ విధానం రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాల పరిధిలో ఉన్నదని మరో మార్గాన రాష్ట్రాల హక్కులను కేంద్రం తన చేతుల్లోకి తీసుకునే విధంగా ఈ మార్కెట్ విధానాన్ని రూపొందించారన్నారు. మార్కెట్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండదని రైతులు పండించిన పంటల కు కనీసం మద్దతుల అమలు కావని దేశవ్యాప్తంగా గిడ్డంగుల నిర్వహణ ప్రైవేటీకరణ ద్వారా రైతుల ఉత్పత్తులను సకాలంలో నిలువ చేసుకునే అవకాశం ఉండదన్నారు. చిన్న సన్నకారు రైతులు వ్యవసాయం నుంచి వైదొలగి వారి భూమిలోనే వారే కూలీలుగా మారే పరిస్థితి దాపురుస్తుందని, గతంలో ఏపీఎంసీ చట్టం 2002లో సవరణ చేసినప్పుడు ఆనాటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల శాసనసభల నుంచి తీర్మానాలు కావాలని కోరి తర్వాత అమల్లోకి తెచ్చిందని ప్రస్తుతం రాష్ట్ర శాసనసభల తీర్మాణమైన అవసరం లేకుండా చేసే ప్రయత్నం కేంద్రం చేస్తుందని ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆయన విమర్శించారు మార్కెటింగ్ వ్యవసాయ విధానాన్ని వాపస్ తీసుకొని దీని స్థానంలో రైతులు వినియోగదారుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఒక సమగ్రమైన మార్కెట్ విధానాల రూపొందించాలి. రైతు సంఘాలు నిపుణులు రాష్ట్ర ప్రభుత్వాల సలహాలు సూచనలు తీసుకొని మార్కెట్ విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్లలో మద్దతు ధరలు అమలయ్యే విధంగా చూస్తూ మార్కెట్లలో అన్ని రకాల వసతులు సౌకర్యాలు కల్పించి మార్కెట్లను బలుపేతం చేయాలని మార్కెట్లకు వస్తున్న ఆదాయాన్ని రైతుల పంటలకు మద్దతు ధరలు అమలయ్యే విధంగా ఆ నిధులను ఖర్చు చేయాలని సహకార వ్యవస్థను బలపేతం చేయాలని మార్కెట్ రిస్కు నుంచి రైతులకు కాపాడాలని రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, శివరాములు, నాయకులు డొక్కా శీను, డి.శ్రీనివాసులు రైతులు పాల్గొన్నారు.

గిరిజన బాలుర హాస్టల్ తనిఖీ



నవతెలంగాణ - బల్మూరు
మండల పరిధిలోని కొండనాగుల గిరిజన బాలుర వసతి గృహంలో డీటీడీఓ ఫిరంగి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గిరిజన హాస్టల్ విద్యార్థులను, ఉపాధ్యాయ సిబ్బందిని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ హెచ్‌డబ్ల్యుఓ రాములును విద్యార్థుల సమస్యలు అడిగి ఇటీవల ఒక పత్రికలో వచ్చిన న్యూస్ నిజమా అని అడిగారు. అలాంటిది ఏమీ లేదని విద్యార్థులకు ఎలాంటి సమస్య రాకుండా చూసుకుంటున్నానని హెచ్‌డబ్ల్యుఓ తెలిపారు. హాస్టల్‌లో ఉంటున్న ఏఎన్ఎంను, వర్కర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, మెనూ ప్రకారం ప్రతిరోజు వంటకాలు ఉండాలని ఆయన సూచించారు.

ఎస్టీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు భోజనం పెట్టలేదనేది అవాస్తవం : ఎమ్మెల్యే



మండల పరిధిలోని కొడనాగుల గిరిజన బాలుర వసతి గృహంలో విద్యార్థులకు భోజనం పెట్టలేదనేది అవాస్తవమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఉపవాసం ఉండడంతో పక్కనే ఉన్న గంగమ్మ దేవాలయంలో భోజనం స్వీకరించారు. మిగిలిన విద్యార్థులకు వసతి గృహంలోనే భోజనం ఏర్పాటు చేశారు. కొండనాగుల ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. కొండనాగులలో బాలుర ఎస్టీ వసతి గృహంలో విద్యార్థులు పస్తులు ఉంటున్నారని తప్పుడు సమాచారంతో క్షేత్రస్థాయిలో పరిస్థితిని తెలుసుకోలేని.. అసమర్థత ప్రతిపక్ష నాయకుడు కేటీఆర్ తన ట్విట్టర్ వేదికగా వాస్తవం తెలుసుకోకుండా ప్రజా ప్రభుత్వాన్ని బదనం చేయాలని కుట్రలో భాగంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కొండనాగుల బాలుర ఎస్టీ వసతిగృహంలో ఉన్నటువంటి కొంతమంది విద్యార్థులు శివరాత్రి పండుగ సందర్భంగా ఉపవాసం ఉండడం జరిగింది. కొంతమంది విద్యార్థులు స్థానికంగా ఉండే గంగమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన ఉపవాస కార్యక్రమానికి హాజరైనారు. మిగిలిన విద్యార్థులు వసతి గృహం లోనే భోజనం ఏర్పాటు చేయడమైనది. వాస్తవం తెలుసుకోకుండా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని ఉద్దేశంతో కేటీ రామారావు ట్విట్టర్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ 10ఏళ్ల కాలంలో సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలను పట్టించుకునే నాధుడే లేడు. ఇప్పుడు ఈ యొక్క ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యార్థులకు మిస్ చార్జీలు గాని కాస్మోటిక్ చార్జీలను పెంచి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ యొక్క ప్రభుత్వం పనిచేస్తుంది. ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు వాస్తవం తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఇప్పటికైనా బుద్ధిమానుకొని క్షేత్రస్థాయిలో వచ్చి పరిశీలన చేసి మాట్లాడితే బాగుంటుందని కేటీఆర్‌కు హెచ్చరిస్తున్నాం. కార్యక్రమంలో డీటీడబ్ల్యూ వార్డెన్లు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాల అభివృద్ధి మేలు కోసమే సైంటిస్టుల కృషి

- జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్





నవతెలంగాణ-తెలకపల్లి
భవిష్యత్ తరాల అభివృద్ధి, ఉన్నతి, మేలుకోసమే సైంటిస్టులు నిరంతరం తాపత్రయపడుతూ కృషి చేస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ మేళాను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి పెంచుకునేలా ప్రతి విద్యార్థి శాస్త్రీయ విజ్ఞానాన్ని పొందే విధంగా ఉపాధ్యాయులు తయారుచేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగాలను పరిశీలించి అభినందించారు. అదేవిధంగా మండల కేంద్రంలో, పరిసర గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్, ప్రయోగాలతో ముగ్గుల పోటీ, క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సైన్సు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సి.శ్రీనివాస్ రెడ్డి, జీసీడీఓ శోభారాణి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, కేకే రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ కే.లక్ష్మారెడ్డి, అకాడమిక్ ఆర్గనైజర్ కె.రఘురాం రెడ్డి, పాఠశాలల ప్రిన్సిపాల్స్ బాలు, కార్తీక్, నరేందర్, భాగ్యలక్ష్మి, లలితా, స్వరూప, సుందరయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : కల్వకుర్తి పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలలో జాతీయ సైన్స్ ఫెయిర్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మిలీనియం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫేర్‌లో స్థానిక ఎంఈఓ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పరికరాలను తయారుచేసి ప్రదర్శనలను ఎంఈఓ శంకర్ నాయక్ ఆసక్తిగా పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు రేణుధర్, కరుణాకర్, పీఈటి రవికుమార్, అధ్యాపకులు రేణుక, సరిత, రాధిక, జయసుధ, ఆనంద్ జయసుధ, తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : సర్ సీవీ.రామన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్, సోషల్ ఎగ్జిబిట్‌లను చూసి అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్‌లో మొదటి బహుమతి కిరణ్ సాగర్, రెండో బహుమతి శ్రీజ గెలుపొందారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేందరరెడ్డి, మండల విద్యాధికారి విష్ణుమూర్తి, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఎండీ. రజాక్, సీతారామ్, హర్యా, నిర్మల, ఉపాధ్యాయులు, సిబంది విద్యార్థులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు వివిధ సైన్స్ ఎక్స్పరిమెంట్స్ తయారుచేసి ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు హార్ట్, లంగ్స్, డైజెస్టివ్ సిస్టం, వాల్కనో, టర్మరిక్ వాటర్, లెమన్ అండ్ వాటర్, కూలర్ ఫ్యాన్, హిట్ వాటర్, ఎయిర్ ప్రెజర్, పార్ట్స్ ఆఫ్ ట్రీస్, క్యాండిల్ వాటర్ మొదలగు ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల ప్రిన్సిపల్ ఎండి.రఫీ, ఉపాధ్యాయులు నాగరాజు, భార్గవి, రాహిన్, శిరీష, మెహరాజ్, స్వప్న, హైమావతి, సుజాత పాల్గొన్నారు.

అచ్చంపేట : సర్ సీవీ.రామన్ ఎఫెక్ట్ జయంతి పురస్కరించుకొని మండల పరిధిలోని ఐనోల్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రయోగశాలకు సంబంధించి వివిధ పరికరాలు నమూనాలను ప్రదర్శించి విద్యార్థుల యొక్క అనుమానాలను వృత్తి చేస్తూ సైన్స్ పట్ల అవగాహన కలిగించారు విద్యార్థులకు సైన్స్ పట్ల క్విజు పోటీలు నిర్వహించారు. క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మండల బాధ్యులు విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు శంకరయ్య, బలరాం, సూర్యనారాయణ, రవి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు తాము తయారుచేసిన ఆర్టికల్‌లను ప్రదర్శించారు. ఈ వేడుకలను ప్రత్యక్షంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, క్లాస్‌మెంట్ సభ్యులు విద్యార్థులు చేసినటువంటి సైన్స్ ప్రయోగాలను నమూనాలను పరిశీలించి విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని శాస్త్రీయ దృక్పథాన్ని అంతేగాకుండా విద్యార్థుల ఆలోచన విధానాన్ని ప్రత్యేకించి వారు కొనియాడారు. అదేవిధంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం క్లాస్‌మెంట్ క్లబ్ సభ్యులు గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు ఎం.భారతి, రమాదేవి, సాలమ్మ ఓ.సునీల, బి.శివ, ప్రమీల, ఏ.రమాదేవి, వెంకటస్వామి గౌడ్, మంజుల, సత్యశ్రీ బాలసుబ్రమణ్యం, సుజాత, కురుమయ్య, సునీత, మంజుల రాణి, సుమతి, పద్మజ, శ్రావణి తదితరులు ఉన్నారు.

ఉప్పునుంతల : మండల పరిధిలోని కంసానిపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, యూపీఎస్ గువ్వలోనిపల్లి పాఠశాలలో భౌతిక శాస్త్ర పరిశోధనా రంగంలో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన రోజు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఎంఈఓ చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు చింతల నాగరాజు, జన విజ్ఞాన వేది క గ్రామ నాయకులు మాగాని ప్రశాంత్, ప్రధానోపాధ్యాయులు ఎల్.చందు నాయక్, చైతన్య టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.









పకృతి వనాన్ని పరిశుభ్రం చేసిన మున్సిపల్ కార్మికులు

నవతెలంగాణ స్పందన

నవతెలంగాణ-అచ్చంపేట
ఈనెల 21న పట్టణ పకృతి వనం కళాహీనం శీర్షికతో నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమయ్యింది. స్పందించిన మున్సిపల్ కమిషనర్ యాదయ్య 14వ వార్డులోని పట్టణ ప్రకృతి వనంను సందర్శించారు. వేపుగా పెరిగిన పిచ్చి చెట్లను మున్సిపల్ కార్మికులు తొలగించారు. పరిశుభ్రత చేశారు. దీంతో కాలనీవాసులు, గ్రంథాలయ పాఠకులు నవతెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు.



ఇంటర్ పరీక్షలకు సమయపాలన పాటించాలి

నవతెలంగాణ-కొల్లాపూర్
ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులు సమయపాలన పాటించాలని వర్ష ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కే.రాజేందర్‌నాథ్ తెలిపారు. శుక్రవారం వర్షా ఒకేషనల్ కాలేజీలో మాట్లాడుతూ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సన్నద్ధమై రావాలన్నారు. ఉదయం 8:30 పరీక్ష సెంటర్లకు చేరుకోవాలని 8:45 నిమిషాలకు రిపోర్టింగ్ టైం ఉంటుందని 9గంటలకు ఎగ్జామ్ మొదలవుతుందన్నారు. తల్లిదండ్రులు గురువులు మీపై పెట్టుకున్న ఆశలను నిరాశపర్చకుండా బెస్ట్ మార్కులు తెచ్చుకునే విధంగా చక్కగా పరీక్షలు రాయాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులు నీరసం చెందకుండా పౌష్టికాహారం అందించి పరీక్షలకు పంపాలన్నారు. ఈ సమావేశంలో వర్షా కాలేజ్ లెక్చరర్లు ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్
మండల పరిధిలోని ఎల్లూరు ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌గా బాలాజీ, జిల్లా విద్యాధికారిగా సంజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా రక్షిత, ఉపాధ్యాయులుగా 30మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కృష్ణకుమారి, శిరీష, సంగీత న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నా భూమిని ఇతరులకు పట్టా చేశారు..

- న్యాయం చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-అచ్చంపేట
రెవెన్యూ అధికారుల తప్పిదంతో నా పట్టా భూమిని ఇతరులకు పట్టా చేశారని తనకు న్యాయం చేయాలని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం ఉప్పునుంతల మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన రాములు అనే వ్యక్తి నా భూమిని నాకు తెలియకుండా ఇతరులకు పట్టా చేశారని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 114లో గల 20 గుంటల భూమిని 2019లో నిర్మల అనే పేరు పైన అక్రమంగా పట్ట చేశారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా మార్పు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న తాసిల్దార్ వెంటనే స్పందించి విచారణ చేసి తన పేరు మీద పట్టా చేయాలని విజ్ఞప్తి చేశారు.

10 గొర్రెలు చోరీ • కేసు నమోదు

నవతెలంగాణ - తెలకపల్లి
గొర్రెలు చోరీకి గురైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామానికి చెందిన వేమిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి అను వ్యక్తి తమ గ్రామ శివారులో గల వ్యవసాయ పొలంలో గత కొంతకాలంగా ఒక షెడ్డు నిర్మించి అందులో 110 గొర్లను ఉంచి వాటిని కాపలాదారుగా రాత్రి సమయంలో ఇద్దరు వ్యక్తులను పెట్టి రోజు గొర్రెలను పెంచుతున్నారని ఎస్ఐ తెలిపారు. గురువారం గొర్లను ఉదయం నుంచి సాయంత్రం వరకు మేపి షెడ్డులో ఉంచి కాపలాదారులు తమ సొంత పని మీద ఇంటికి వచ్చి తిరిగి శుక్రవారం ఉదయం షెడ్డు వద్దకు వెళ్లి చూడగా 10 గొర్రెలు చోరీకి గురైనట్లు వారు తెలిపారు. బాధితులు వేమిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మార్చి 8న జాతీయ లోక్ అదాలత్

• ఎస్పీ యోగేష్ గౌతమ్



నవ తెలంగాణ - నారాయణపేట

ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చి 8న నారా యణపేట, కోస్గి కోర్టులలో నేషనల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు శుక్రవారం నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రక టనలో తెలిపారు. కక్షిదారులు అందుబాటులో ఉండి తమ యొక్క రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. వివాదాలు అనేవి పెంచు కోవాలనుకుంటే జీవితకాలం కొనసా గుతాయని, ఒకవేళ ఇంతటితో కలిసుం టామని ఒక నిర్ణయానికి వస్తే అవి సమసి పోతాయని, రాజీ మార్గమే రాజ మార్గమని ఎస్పీ సూచించారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీ పడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరై నట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తదితర రాజీ పడదగు కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా తమ కేసులను సత్వరమే పరిష్కరించుకుని న్యాయం పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీని కోసం ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరూ తమ ఆధార్‌కార్డుతో సంబంధిత కోర్ట్ ప్రదేశంలో హాజరు కావాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

• ఆర్జేడీ విజయలక్ష్మీ



నవ తెలంగాణ - నారాయణపేట

విద్యార్థులు చదవడం, రాయడంపైనే దృష్టి సారించాలని ఆర్జేడీ విజ యలక్ష్మీ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని మాద్వార్ గ్రామంలో శుక్రవారం తలుపు తట్టండి కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల సన్నాహక నిమిత్తం వారి ఇం ఢ్లను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్జేడీ విజయలక్ష్మి మాట్లా డుతూ తల్లిదండ్రులు విద్యార్థులకు ఇంట్లో పనులేవి చెప్పకుండా రాబోయే 20 రోజుల్లో చదవడం , రా యడం పైనే దృష్టి పెట్టాలని అన్నారు. పిల్లల ఆరోగ్యం చాలా ముఖ్యమని, ఒత్తిడీ లేకుండా వారితో మెల గాలని అంటూనే, విద్యా ర్థులకు ఏ విషయంలో ఇబ్బంది కలిగించారాదన్నారు. తల్లిదండ్రులు తమ ఇళ్లకు ఇలా ఉపాధ్యాయులు రావడం తమ బాధ్యతను గుర్తు చేసిందని అన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉన్నారని, వారి చురు కుదనం ఇలా ఉపాధ్యాయులని వాటి ఇండ్లకు వచ్చేలా చేసిందన్నారు. విద్యా ర్థుల ప్రతీ అవసరంలో ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని విద్యా ర్థులూ నిస్సంకోచంగా తమ సందే హాలు నివృత్తి చేసుకోని పబ్లిక్ పరీక్షలు రాయలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన ఈ కార్యక్ర మంలో అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల ఇళ్లకు వెళ్లడం జరిగిందని, ఇలా విద్యా ర్థుల్లో పరీక్షల పట్ల భయం పోగొట్టడం, తల్లిదండ్రుల బాధ్యత గుర్తు చేయ డంతో మరింత మెరుగైన ఫలితాలు సాధించ వచ్చని అన్నారు. ఈ కార్యక్ర మంలో డీఈఓ గోవిందరాజు, ఏ ఎం ఓ విద్యాసాగర్ , ఎంఈఓ మనోరంజని, జీహెచ్ఎం నాగరత్న , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన



నవ తెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ప్రతి నెల చివరి తేదీన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కొన్ని గ్రామాలను సంద ర్శించి ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని పోలీస్, రెవెన్యూ అధికారులు తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేదని,ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమా నతలను అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇందుక అందరు కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూల నకు, ఎస్సీ,ఎస్టీ కులాల వారిని చైతన్యం చేసేందుకు , వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వ యంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 ఈ చట్టం విశిష్టత, వినియోగించే విదానాలు, పోక్సో చట్టం, పౌర హక్కుల రక్షణ చట్టాలను అమలు చేయు విధానంపై అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు.

'స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం'

నవతెలంగాణ - మక్తల్



మక్తల్ నియోజకవర్గం, మున్సిపాలిటీలో రానున్న స్థానిక సంస్థల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటుదామని పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు ప్రతి కార్యకర్త నాయకులు కష్టపడి పనిచే యాలని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రైతు భరోసా, రైతు రుణమాఫీ , మహిళలకు రూ.2,500లు, రైతు పండించిన వరి ధాన్యానికి బోనస్ , నిరుద్యోగ భృతి తదితర హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. బడుగు , బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారన్నారు పటేల్ పట్వారి వ్యవస్థ వ్యవస్థ నుంచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆ వ్యవస్థను రద్దు చేసిన మహానుభావుడు కూడుగుడ్డ లేనివారికి ప్రభుత్వ పథకాలు చెందాలని అనే నినాదంతో ప్రజల మనసును దోచుకున్న ఆ మహానుభావుడు స్థాపించిన తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా ఏమిటో చూపించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని అన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ -అలంపూర్

రాజోలి మండల పరిధిలోని పచ్చర్ల గ్రామ సమీపంలో శుక్రవారం పోలీ సులు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 8 మందిని పట్టుకోడానికి ప్రయత్నించగా ఒక వ్యక్తి తప్పిం చుకు న్నాడని, 7 మందిని పట్టుకున్నట్లు ఎస్ఐ జగదీష్ తెలిపారు. ఈ దాడుల్లో రూ. 26వేల 9 వందల రూపాయల నగదును, పేకాట కార్డ్సను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

స్కూల్ కాంప్లెక్స్ పనులను పూర్తిచేయాలి

• కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం లింగంపల్లి శివారు సర్వే నెంబర్ 30 లో గల 20 ఎకరాలలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాం ప్లెక్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని, పాఠశాల స్థలాన్ని కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. 21 ఫిబ్రవరి 2025 రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయ డం జరిగిందని వాటికీ సంబందించిన పనులను త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దాదాపు రూ.200 కోట్లతో నిర్మిస్తున్న భవన నిర్మాణానికి సంబంధించిన ఏర్పాట్లు త్వరితగతిన మొదలు పెట్టాలని అదికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ ఈ ఈ రాము, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

• ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సీ.ఎస్ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు, కాపీయింగ్‌కు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలను నిర్వహిం చేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతి ంచకూడదని, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్ లతో పాటు కేంద్రాలను తనిఖీ చేసేందుకు వెళ్లే అధికారులు సైతం సెల్ ఫోన్ లు తీసుకువెళ్లకూడదని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతే లోపలికి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, గట్టి పో లీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ బీ.ఎం. సంతోష్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులకు కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తీసుకురావడం మొదలుకుని, పరీక్షలు ముగిసిన మీదట ఆన్సర్ షీట్లను నిర్ణీత పాయింట్ కు తరలించేంతవరకు ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి కేంద్రంలోనూ పరీక్షల నిర్వహణ తీరును చీఫ్ సూపరింటెండెంట్‌లు నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీటి వసతి, సరిపడా ఫర్నీచర్, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షా సమ యాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందు బాటులో ఉండేలా బస్సులు నడిపించాలని, పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడ కుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశి ంచారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వార్షిక పరీక్షలకు సంబం ధించి ఏమైనా సమస్యలు, సందేహాలు ఉంటే 94410 16098 కు కాల్ చేయాలని సూచించారు. జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు మొత్తం 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 8 ప్రభుత్వ కళాశాలలు, 6 ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయని అన్నారు. ఇం టర్ ప్రథమ సంవత్సరంలో 4057, ద్వితీయ సంవత్సరంలో 4284 మొత్తం 8341 విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు 14 మంది చీఫ్ సూపర్ ఇంటెండెంట్లు, 14 మంది డిపార్ట్మెంటల్ అధి కారులు, 03 పేపర్ కస్టోడియన్ లు, 1 ఫ్లయింగ్ స్క్వాడ్, 02 సెట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మార్చ్ 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరిగే పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని సూచి ంచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ శ్రీనివాసరావు , అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాస రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు, జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

నవ తెలంగాణ - నారాయణపేట



నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు భారతి ఆధ్వర్యంలో అధ్యాపక బృందం శుక్రవారం సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వ హించుకొని విద్యార్థు లకు క్విజ్ , ముగ్గులు, డ్రా యింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు భారతి, జిల్లా సైన్స్ అధికారి హెచ్. భాను ప్రకాష్ మాట్లాడుతూ ద్రవాలపై పడిన కాంతి



కిరణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో (చెదురు తాయో) తెలిపే పరిశోధన ఫలితాన్నే రామన్ ఎఫెక్ట్ అంటారని అన్నారు. రామన్ 1928లో ఒక రంగు కాంతి పుంజం ఒక ద్రవంలోకి ప్రవేశించినప్పుడు, ఆ ద్రవం ద్వారా చెల్లాచెదురుగా ఉన్న కాంతిలో ఒక భాగం వేరే రంగులో ఉంటుందని కనుగొన్నారు. ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపు తుంటారు. 2025వ సంవత్సరంలో వికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడ ర్‌షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత థీమ్‌తో ఈ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపు కుం టున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ, మధుసూదన్ రావు, లక్ష్మణ్ ప్రతాప్, నరసింహ, శశిరేఖ, నిర్మల, మంగళ, శ్రీదేవి, రఘురాం రెడ్డి, మాణిక్యప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

"సైన్స్ దినోత్సవాన్ని" పురస్కరించుకుని మక్తల్ పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో శు క్రవారం వైజ్ఞానిక ప్రదర్శనలు ఆ పాఠశాల విద్యా



ర్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ఈ.ఓ. అనిల్ గౌడ్ ప్రారం భించి ప్రదర్శనలను తిలకించి విద్యార్థులకు తన అమూల్యమైన సందేశాన్ని అందించారు. విద్యార్థులు ముందు రోజుల్లో దేశపురోగతికి తోడ్పాటు అందిం చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్ గా హాజరైన ఏ.జీ.ఎం.భాస్కర్ రెడ్డి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థు లను పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఉపాధ్యాయ బృందాన్ని , శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

సైన్స్ డేను పురస్కరించుకొని మండలంలోని బిజ్వార్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వివిధ రకాల విజ్ఞాన శాస్త్ర కృత్యాలు, సీ.వీ రామన్ కు సంబం ధించిన చిత్రపట ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు మతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వినూ త్నంగా సీ.వీ రామన్ పేరును ఆంగ్ల అక్షరాలతో విద్యార్థులచే ఏర్పాటు చేసిన మానవహారం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయ బృందం గోపాల్, నాగ రాజు, గజలప్ప, హర్షద్ మనోహర్, నరేష్ ,స్నేహ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేపై అవగాహన కల్పించాలి : రైతులు



నవ తెలంగాణ - ఊట్కూర్

ఎత్తిపోతల పథకం లో భాగంగా రైతులకు అవగాహన కల్పించి సర్వే పనులు చేపట్టాలని స్థానిక రైతులు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులతో మాట్లాడుతూ పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని దంతాన్ పల్లి శివారులో ఎత్తిపోతల పథకంలో భాగంగా అధికారులు సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా సర్వే ప్రదేశంలో రైతులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రైతులకు తెలియ చేసి అవగాహన కల్పించి సర్వే పనులు చేపట్టాలని కోరారు. రైతులకు ఎకరాకు ఇంత నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. కొంత సమయం సర్వేకు అంతరాయం ఏర్పడిందని, సర్వే ప్రదేశంలో పోలీసుల బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ భాస్కర్ , తరుణ్ రెడ్డి , భరత్ , ఆనంద్ రెడ్డితో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెగడ్డలో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



నవ తెలంగాణ - మరికల్

మండలంలోని పల్లెగడ్డ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారుల ఇంటికి ఎంపీడీవో కొండన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి భూమి పూజ చేసి ముగ్గు పరిచారు. ఈ సంద ర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో అమలుపరిచిన విధంగా నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లకు గాను ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వారికి ఇల్లు కట్టుకోవడానికి భూమి పూజ,ముగ్గు వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, ట్రైసన్ రఘు, అంజి రెడ్డి, కష్ప మహేష్, గుపా చెనయ్య తదితరులు పాల్గొన్నారు

గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువు..?

• గ్రామ పంచాయతీల్లో సమస్యల తిష్ట
• ఇబ్బందుల్లో ప్రజలు

నవ తెలంగాణ - ఊట్కూర్

సర్పంచ్‌ల పదవి కాలం ముగిసి ఏడాది దాటు తున్న గత సంవత్సరం ఫిబ్రవరి నెల నుంచి గ్రామా లలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. ప్రత్యేక అధికారులు ప్రతి గ్రామ పంచా యతీకి ప్రత్యేక అధికారులుగా కొనసా గుతున్నారు. ప్రత్యేకా ధికారులు గ్రామాలలో పర్యటించి సమ స్యలు పరిష్క రించాల్సిన ఉండగా వీటికి భిన్నంగా గ్రామాలలో గ్రామసభలు లేదా ఇతర సమావేశాలు ఉన్న పుడే గ్రామాల వైపు ప్రత్యేక అధికారులు వస్తున్నారే తప్పా మిగితా సమయాల్లో రావడంలేదని మండల ప్రజలు ఆరోపి స్తున్నారు. కొంతమంది ప్రత్యేక అధికారులు 5 .6 రోజుల వుతున్న గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని ? గ్రామా లు ఎలా ఉన్నాయి? ఏమైనా సమ స్య లతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారా అనే కోణంలో చూసి పరిష్కరిం చడంలో ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించకపోవడం కొస మెరుపు. కొంతమంది ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు కనీసం మూడు నాలుగు రోజులకు ఒకసారి కూడా రాక పోవడం గమనార్హం. ప్రత్యేక అధికారులుగా నియమితులైన అధికారులు మొదట్లో గ్రామాలకు రెండు, మూడు రోజులకు ఒకసారి వచ్చే పోయేవారు రానురాను ప్రత్యేక అధికారుల జాడనే నామ మాత్రంగానే ఉంది.వేరే శాఖల అధికారులు గ్రా మాలకు ప్రత్యేక అధికారులు ఉండడంతో సరైన న్యాయం చేయలేకపోతున్నారని ప్రజలు చర్చించు కుంటున్నారు . మండలంలో వ్యవసాయశాఖ, వెలుగు , ఐసీ డీఎస్ మం డల పరిషత్ తదితర



శాఖలలో కీలకమైన అధికారులు గ్రామాలకు ప్రత్యేక అధికా రులుగా కొనసాగుతున్నారు. తమ విధులు కాకుండా అదనపు బాధ్యతలను నిర్వహించడంలో సరైన న్యాయం చేయలేక పోతున్నారని విమర్శలు లేకపో లేదు. మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉన్నా యి. వీటిలో ప్రత్యేక అధికారుల పాలన కొనసా గుతు ంది. గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం సంవత్సరం కాలం పూర్తయిన ఇప్పట్లో ఎన్నికలు నిర్వహి ంచే పరిస్థితి కనిపించడం లేకపో వడంతో ప్రత్యేక అధికారుల పాలన మరిన్ని రోజులు కొనసాగే అవకాశం లేకపోలేదు. అధికారులు తమ శాఖల బాధ్యతలను నిర్వహిస్తూ మరోపక్క గ్రామ పంచా యతీల లో ప్రత్యేక అధికా రులుగా నిర్వహించడంతో గ్రామాలలో ఎప్పటికప్పుడు పర్యటించడంలో వెను కంజన వేస్తున్నారని మండల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలు పరిష్కారం కావడంలేదు..

గ్రామాలలో నెలకొన్న సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదని 23 గ్రామపంచాయతీ లోని గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. కొన్ని గ్రామా లలో సరైన మురికి కాలువలు, సీసీరోడ్లు లేని పరిస్థితి ఏర్పడింది. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్‌తోపాటు మం డల, గ్రా మాల ప్రత్యేక అధికారుల పై ఉందని మం డల ప్ర జలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామా లలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు నామమాత్రంగా కొనసాగుతున్నాయి. గ్రామాలలో ఉపాధి కూలీలకు పనులు కల్పించాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

గ్రామపాలనకు సంబంధంలేని శాఖలకు బాధ్యతలు..?

పంచాయత్ రాజ్ శాఖ నుంచి కాకుండా ఇతర శాఖల అధికారులకు సైతం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికా రులుగా నియమించి గ్రామ పరి పాలన కొనసాగిస్తున్నారు. వెలుగు, వ్యవసాయం, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులకు గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా కొనసాగుతున్నారు. గ్రామా లపై పట్టు రావాలంటే ప్రజలకు మెరుగైన పాలన అందాలంటే క్రమం తప్పకుండా గ్రామ పంచా యతీకి వచ్చి సందర్శించి రోజువారి పనులను పర్యవే క్షించాలి. కానీ మండలంలో ఇలాంటి పరిస్థితి గ్రామాలలో కనిపించకపోవడంతో సమస్యలు ఎలా తెలుసుకుంటారు వాటిని ఎలా పరిష్కారం చేస్తారనే ప్రశ్న ప్రజల్లో ఉత్పన్నమవుతోంది. గ్రామాలలో ప్రధా నంగా పచ్చదనాన్ని పెంచడానికి నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలు నాటి సంరక్షించడం ఉపాధి పనులు. గ్రామాలలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా తదితర పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కొనుగోలు కేంద్రాన్ని..
రైతులు సద్వినియోగం చేసుకోవాలి

• మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్



నవ తెలంగాణ- అలంపూర్

అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రానీ రైతులు సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధర పొందాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ రైతులను కోరారు. శుక్రవారం అలంపూర్ మార్కెట్ యార్డ్ కు రైతులు తీసుకొచ్చిన కందులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పచ్చల కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన కంది పంటకు గిట్టుబాటు ధర కల్పించిందని, రైతు పండించిన ప్రతి పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కంది పంట క్వింటాలు 7వేల 550 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ 5
జోగులాంబ-గద్వాల
శనివారం మార్చి 01, 2025 www.navatelangana.com

ప్రశాంత వాతావరణంలో ..
రంజాన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలి

• అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రశాంతవాతావరణంలో పవిత్ర రంజాన్ మాసం నిర్వహించుటకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో రంజాన్ మాసం ఉపవాస అధ్యక్షుల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాస దీక్షలు మార్చి 2 నుంచి ప్రారంభమవుతున్నందున జిల్లాలోని మసీద్, ఈద్గాలలో తాగునీరు, శానిటేషన్, నిరంతర విద్యుత్ సరఫరా, వీధి లైట్లు తదితర ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాలోని ప్రార్థనా స్థలాల పరిసరాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, తాగు నీటి సమస్య తలెత్తకుండా నీటిని సరఫరా చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నమాజ్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినం రోజు ప్రార్థనా స్థలాల్లో మెడికల్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని డీ.ఎం. హెచ్.ఓను ఆదేశించారు. ఎక్కడ కూడా శాంతి భద్రతలకు భంగం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. రంజాన్ మాసంను ప్రశాం తంగా, శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు , ఆర్డీఓ శ్రీనివాస రావు, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ బాబు, డీ.ఎం.హెచ్.ఓ సిద్దప్ప, విద్యుత్ ఈ.ఈ రమేష్ బాబు, మున్సి పల్ కమిషనర్లు, ముస్లిం మత పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గిరక పోటీలు

• విజేతలకు బహుమతుల ప్రధానం



నవతెలంగాణ - గట్టు

శివరాత్రి అమావాస్య సందర్భంగా మండలంలోని బల్గేరా గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు.. బల్గేరా గ్రామ కాంగ్రెస్ నాయకులు పటేల్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఒక బండి గిరక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం ఆరు జతలు పాల్గొన్నాయని, అందులోని మొదటి బహుమతి సిరనగల అయ్యన్న రూ. 3016లు, రెండో బహుమతి రాలకుంట ఈరన్న రూ. 2016లు, మూడో బహుమతి దోర్నాల వీరేష్ రూ.1016, నాలుగో బహుమతి గౌరయ్య గాల శ్రీనివాస్ రూ.516లను దాత పటేల్ కృష్ణారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలోని కాంగ్రెస్ నాయకులు బజారి రవి, మొగలి, బసప్ప, నరసింహులు , కురువ ముక్కెరయ్య , వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంటకు నిప్పు..

• కాలిబూడిదైన 40 క్వింటాల మిర్చి





నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/ అలంపూర్

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం తూంకుంట గ్రామంలో ఆరుగాలం కష్టపడి చేతికొచ్చిన మిర్చి పంటను కొందరు గుర్తుతెలియని దుండగులు నిప్పంటించడంతో 40 క్వింటాల మిర్చి పంట పూర్తిగా దగ్ధమైంది. తూంకుంట గ్రామానికి చెందిన రైతు అలిపిర రెండు ఎకరాలకు పైగా మిర్చి పంటను సాగు చేశాడు. 40 క్వింటాల మిర్చిని గ్రేడింగ్ చేసి ఉదయాన్నే అమ్ముకోవడానికి మార్కెట్‌కు తరలించే క్రమంలో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగుల చేతిలో మిర్చి పంట దగ్ధం కావడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయాడు. 40 క్వింటాల మిర్చి దాదాపు రూ. 5 లక్షలకు పైగా కళ్ల ముందు దగ్ధమవుతున్న మిర్చిని చూసి పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మిర్చి తగలబడుతుందని సమాచారం అందుకున్న తుంకుంట గ్రామస్తులు మంటలను అదుపు చేయడానికి పంట పొలానికి వెళ్లి చూడగా మిర్చి పంట అప్పటికే పూర్తిగా దగ్ధమైన తీరును చూసిన గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు. కావాలనే మిర్చి కుప్పపై పెట్రోల్ పోసి పూర్తిగా దగ్ధమయ్యేలా ప్రణాళిక చేసుకున్నట్లు రైతు అలిపిర తమ్ముడు వాపోయాడు. మిర్చి దగ్ధం అయిన తీరును స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నిందితులను గుర్తించి ప్రభుత్వపరంగా తమను ఆదుకోవాలని రైతు అలిపిర కోరారు. బాధితుడి ఫిర్యాదు మేరు కేసు నమోదు చేసుకుని, ఘటన స్థలానికి పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస రావు తెలిపారు.

బైబిల్ మిషన్ ప్రార్థన మందిర ప్రారంభం



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని సంగాల పార్క్ సమీపంలోని రింగ్ రోడ్డు దగ్గర బైబిల్ మిషన్ ప్రార్థన మందిరం గుత్తి శాల పాస్టర్ అద్భుత కుమార్ ఆధ్వర్యంలో నిర్మాణం మైన బైబిల్ మిషన్ గద్వాల శాఖ ప్రార్థన మందిరం పునర్ నిర్మాణ ప్రారంభోత్సవంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిందని, గతంలో గ్రామీణ ప్రాంతాలలో దళితులను అంటరాని వారీగా చూసేవారని, ఇప్పుడిప్పుడే క్రైస్తవులలో కూడా మార్పు రావడం జరిగిందన్నారు. దేవుని పట్ల భక్తితో జీవిస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేయడం జరుగుతుందని, గుత్తిలో అద్భుత కుమార్ చెప్పే వాక్యాలను ఎంతోమందిలో మార్పు రావడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామంలో చర్చిలు ఉండడం వల్ల దూరాలవాట్లకు దూరంగా ఉంటూ, భక్తి, క్రమశిక్షణతో మంచి నడవడిక అలవార్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ జెడ్పీటీసీ రాజ శేఖర్ , మాజీ కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి శ్రీను, నాయకులు గద్వాల తిమ్మప్ప, ఉరుకుందు, కురుమన్న, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, రంజాత్, ప్రవీణ్, మహేష్, విజయ్ , పూడూరు చిన్నయ్య , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

• న్యాయమూర్తి మిథున్ తేజ



నవతెలంగాణ - అలంపూర్

ఈ నెల 8న అలంపూర్ కోర్టు వద్ద నిర్వహించనున్న జాతీయ లోకదలాత్‌ను విజయవంతం చేయాలని అలంపూర్ న్యాయమూర్తి మిథున్ తేజ కోరారు. శుక్రవారం అలంపూర్ కోర్టులో కోర్టు పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, అలంపూర్ శాంతినగర్ సీఐ లతో, బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోకదలాత్ ఉద్యేశం, లక్షణాలను వివరిం చారు. లోకదలాత్ విజయవంతానికి అందరు సహకరించి అధిక మొత్తంలో కేసుల పరిష్కరానికి కృషి చేయాలని కోరారు. ప్రతి పోలీసు స్టేషన్ నుంచి కక్షిదారులతో, ఇరు పార్టీలతో రాజీ చేయదగ్గ కేసులలో కౌన్సెలింగ్ చేయాలని కేసుల పరిష్కారానికి కృషి చేయాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్, తిమ్మారెడ్డి, నాగరాజు యాదవ్, రాజేశ్వరి, ఆంజనేయులు, పీ.వెంకటేష్, మహానంది పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో..
'పది' పరీక్షలు నిర్వహించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రశాంతమైన వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 40 పరీక్షా కేంద్రాల్లో 7,717 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలను నిర్వహించేందుకు 40 చీఫ్ సూపరింటెండెంట్స్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 4 రూట్ ఆఫీసర్స్, 40 డిపార్టు మెంటల్ ఆఫీసర్స్,14 సెంటర్ కస్టోడియన్స్, 40 సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్స్‌ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగా జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టలని ఇందుకు మునిసిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసి, మాల్ ప్రాక్టీసులను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని ఆర్డీఓను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తగిన మందులతో ఆశాలను, ఎ.ఎన్.ఎంలను అందుబాటులో ఉంచాలని డీ.ఎమ్.హెచ్.ఓ కు సూచించారు. పరీక్షా సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు



అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు, డీ.ఈ.ఓ అబ్దుల్ ఘని, డిప్యూటీ జెడ్పీ సీఈఓ నాగేంద్రం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిద్దప్ప, విద్యుత్ శాఖ అధికారి ఈ.ఈ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్లు,

ఆర్డీఓ, ఆర్టీసీ, పోలీస్, పోస్ట్ ఆఫీస్‌శాఖల సహాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీవీ రామన్ ఎఫెక్ట్- జాతీయ సైన్స్ డే సంబురాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని ఆరో తరగతి నుంచి 10 తరగతుల విద్యార్థినీ,విద్యార్థులు మేదస్సులో నిగూఢమైన సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇది ఒక మంచి అవకాశంగా భావించి చురుకుగా పాల్గొని ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శిస్తూ, అద్భుతమైన వివరణతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిట్స్ ప్రదర్శించిన విద్యార్థుల ప్రతిభకు గుర్తింపుగా ఉపాధ్యాయులు - కృష్ణమూర్తి జడ్జీ గా వ్యవహరించి విజేతలను ప్రకటించారు. ప్రథమ బహుమతి కే నందకిషోర్, ద్వితీయ బహుమతి బీ. త్రివేణి, తృతీయ బహుమతి శివరాజ్ గౌడ్ సాధించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయుడు నరసింహులు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు విభిన్నమైన ఆలోచన కలిగి ఉండి, సృజనాత్మకత ను అందిపుచ్చుకొని, ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో ముందు





వరుసలో ఉండేందుకు నిత్యం కొత్త ఆలోచనలతో నవకల్పనల దిశగా అడుగులు వేయాలని శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, రమేష్, నరసింహులు, పరశురాం, మధుసూదన్, వెంకటేశులు, ఆశాబీ, రాముడు, రాఘవేంద్ర , సరిత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరు శుక్రవారం సైజ్ దినోత్సవ వేడుకలు భారీగా నిర్వహించడం జరిగింది . అలాగే టైలర్స్ డే సందర్భంగా ఒకేషనల్ విద్యార్థులకు నూతన కుట్టు మిషన్లు తెప్పించి ప్రాక్టీస్ చేయించారు. విద్యార్థులకు సైన్స్ పట్ల సమగ్రమైన అవగాహన కల్పిస్తూ ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించి విద్యార్థులను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించ సంపత్ కుమార్, సుధాకర్ విద్యార్థులను చైతన్యవంతుల్ని చేయగా విద్యార్థులు తమ మేధస్సుకు పదను పెట్టి సైన్స్ పట్ల తమకున్న అవగాహనను విద్యార్థులందరికీ తమ నైపుణ్యాలుగా చూయించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరూ సమిష్టిగా నిర్వహించడంతో విజయం సాధించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ గౌరీ శంకర్ తెలిపారు. జాతీయ సమిష్ దినోత్సవం వేడుకలు నిర్వహించుకోవడంతో విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి ఎక్కువవుతుందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు నారాయణరావు ప్రతాప్ సింహ, రాజేందర్ , రంజిత్ కుమార్ , జగదీశ్వర చారి, జయరాజు , సుధాకర్, యువరాజు, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, సంపత్‌కుమార్ , రామకృష్ణ, రాజ్యలక్ష్మి దివ్యభారతి మల్లీశ్వరి, కవిత , గణేష్‌లు పాల్గొని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

పాతపాలెంలో..


జాతీయ సైన్స్ దినోత్సవ సంబురాల్లో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటీదొడ్డి మండలంలోని పాతపాలెం గ్రామంలో జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో సైన్స్‌కు సంబంధించిన పరికరాల ప్రదర్శన వాటి వివరణ, నిత్యజీవితంలో సైన్స్ కు సంబంధించిన డ్రాయింగ్, వ్యాసరచన, ఉప న్యాస, క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు నగదు బహుమతులతో పాటు రూ. 4000ల విలువ జేసే ప్రైజ్‌లను అందజేశారు. హెచ్‌ఎం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీవీ రామన్ ఆవిష్కరణలను , మన దైనందిన జీవితంలో రామన్ ఎఫెక్టు అనువర్తనాలనువైద్యరంగంలో, పారిశ్రామిక రంగంలో, సాంకేతిక రంగంలో సవివరంగా వివ రించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ చంద్రసేనా రెడ్డి, పీఎం శ్రీలో భాగంగా మా పాఠ శాలను నందిన్నే హెచ్‌ఎం విజయభాస్కర్ విద్యా ర్థులతో సందర్శించారు. పాఠశాల సైన్స్ ఉపా ధ్యా యులు పాండు నాయక్,గోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మట్టికుండల నీరు..ఆరోగ్యానికి మేలు

నవ తెలంగాణ - గట్టు

ఎండాకాలంలో ఫ్రిడ్జ్‌లోని నీటి కంటే మట్టి కుండలోని నీటిని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు అంటున్నారు. ఒకప్పుడు పల్లెల్లో ఎక్కడ చూసినా ఇంటి ఇంటికి ఓ కుండా ఉండేది. ఎండాకాలం వచ్చిందంటే చాలు చాలా మంది ఫ్రిడ్జ్ నీటిని తాగడానికి ఎక్కువ ఆసక్తి చూయించడం సహజం. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటారు. అయితే ప్రస్తుతం ఇంటికో ఫ్రిడ్జ్ ఉంటుంది. అయితే ఫ్రిడ్జ్ కొనుగోలు చేసే స్తోమతలేని వారు ఇప్పటికీ మట్టి ఉండలో నీరు తాగుతున్నారు. మరికొందరు ఫ్రిడ్జ్ ఉన్న కుండలో నీరు ఆరోగ్యానికి మంచిదని మట్టి కుండలోని నీరు తాగుతుంటారు. కాగా మట్టి కుండలోని నీరు తాగడం వలన కలిగే ప్రయోజనాలు కుండల నీరు సహజంగానే చల్లగా ఉండడమే కాకుండా రుచిగా ఉంటాయి. ఎండాకాలంలో గ్యాస్ అసిడిటీ లాంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. కుండలోని నీటిని తాగడం వల్ల వాటి నుంచి విముక్తి పొందవచ్చు. అలాగే శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక



ఎండాకాలంలో చాలామంది డిహైడ్రేషన్ బారిన పడు తుంటారు. మట్టి కుండలో నీరు ఆ ప్రమాదాలని తగ్గిస్తుంది. అంతేకాకుండా ఎండ తాపానికి చర్మం జుట్టుగా మొటిమలు వంటి సమస్యలు వస్తాయి. మట్టి కుండలో నీటిని తాగడం వల్ల వాటి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని నిపుణులు అంటున్నారు. ఆరోగ్య నిపుణులు అదేవిధంగా మట్టి కుండలో నీరు తాగడం వల్ల జీర్ణ క్రియ బాగుంటుందని కూడా ఈ మట్టి కుండ నీరు మంచి ఔషధం పనిచేస్తుంది. ఫ్రిడ్జ్ నీరు తాగుతూ అనేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటారు. వడదెబ్బ తగిలిన వారికి కూడా ఈ మట్టి కుండా నీరు మంచి ఔషధంగా పనిచేస్తాయి. వేసవిలో మట్టి కుండలోని నీరు తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి : ఎంఈఓ



నవతెలంగాణ - ధరూర్

వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈఓ రవీంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలంలో ఎంపీహెచ్ఎస్ గార్లపాడు పాఠశాలను ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు భయం లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలని, వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా చదవాలని, సమయాన్ని వృథా చేయకుండా పరీక్షలకు సిద్ధం కావాలని ఎంఈఓ సూచించారు . ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మాదిగ అమరవీరులకు నివాళి

నవతెలంగాణ- గట్టు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధించేందుకు వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరుల త్యాగాలను స్మరిస్తూ మండల కేంద్రంలోని శనివారం నివాళులర్పిస్తున్నట్లు గట్టు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గట్టు మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా , మండల నాయకులు, ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా శుక్రవారం అమావాస్య సందర్భంగా ధరూర్ మండలంలో చింతరేవుల ఆంజనేయస్వామి వారిని శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బండ్ల రాజ శేఖర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు.

లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో ..
ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - గట్టు

అమావాస్య సందర్భంగా మండలంలోని మాచర్ల గ్రామంలో లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలోని శుక్రవారం పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం రెండు గంటలకు అన్నదానం నిర్వహించారు.

లాంబ్డా సైహలోత్రిన్ నిషేధం

• జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

లాంబ్డా సైహలోత్రిన్ పురుగుల మందు నిషేధం అని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప వ్యవసాయ సంచాలకులు పెస్టిసైడ్ టెస్టింగ్ ల్యాబ్ వారి నివేదికానుసారం లాంబ్డా సైహాలోథ్రిన్ 5శాతం ఈసీ విత్ యాక్టివ్ ఇంగ్రిడియంట్స్ 3.07శాతం (TRADE NAME PYRIX 5) బ్యాచ్ నెంబర్ 24092601 గల పురుగుమందు తప్పుగా బ్రాండ్ చేయబడినదిగా నిరూపితమైనందున ఈ బ్యాచ్ నెంబర్ గల పురుగు మందును రైతులు కొనుగోలు చేయవద్దని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ తెలిపారు.